



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

30-12-2025

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 118

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## అమెరికాలో రోడ్డు ప్రమాదం

గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం

2లో


### తిరుమలలో వైకుంఠ ఏకాదశి

## ఉత్సవాలు

ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు

క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు

టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం



2లో



### జిల్లాల పునర్విభజనకు

## కేబినేట్ ఆమోదం

- కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు
- రాష్ట్రంలోని 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య
- మదనప్లలె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం
- రాజంపేటను కడప జిల్లాకు కేటాయింపు
- రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు కేటాయింపు
- గూడూరును తిరుపతి నుంచి నెల్లూరులో విలీనం
- రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# కేసీఆర్ గారు బాగున్నారా

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు.

- హాజరైన సిఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్
- కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు
- కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు
- కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు.



2లో



### పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో

## తీరని అన్యాయం

పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం

డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు

పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం

సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

## బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

అందుకు ఎంపిటిసి, జడ్పిటిసిలపై వెనకడుగు

తెలంగాణ తెచ్చిన నేతగా కెసిఆర్‌ను గౌరవించాలి

మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,ప్రభాత సూర్య** అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు.

2లో

### ఉద్యోగులకు పీఆర్‌సీ

## ఏమయ్యింది

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు

హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ప్రభాత సూర్య** బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్‌సీ గానీ, డీలు, రిటైర్‌మెంట్

2లో

### తనుగుల చెక్ డ్యామ్

## పేల్చేశారు

అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం



**హైదరాబాద్,ప్రభాత సూర్య** హుజూరాబాద్‌లో పెద్ద ఆయకట్టు కొట్టుకుపోయిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.

## కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

3న డిప్యూటి సిఎం షెడ్యూల్ ఖరారు..

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**జగిత్యాల,ప్రభాత సూర్య :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు.



# అమెరికాలో రోడ్డు ప్రమాదం

**మహబూబాబాద్:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు యువతులు దుర్మరణం చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# తనుగుల చెక్ డ్యామ్ పేల్చేశారు

రిపేర్ చేస్తే దాదాపు ఏడు వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని పేర్కొన్నారు.వెంటనే ఆ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాల సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలోని తనుగుల చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చివేశారని తెలిపారు. మేడిగడ్డ మాదిరిగానే చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చేశారని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతుంటే ఆయన ప్రసంగానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుపడ్డారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అవకాశం కల్పించారు.తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారం రేపాయి. మేడిగడ్డ ప్రాజెక్ట్ మాదిరిగానే తనుగుల చెక్ డ్యాంను బాంబులు పెట్టి పేల్చేశారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఈ విమర్శతో అసెంబ్లీలో అలజడి రేగింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బాంబులు పెట్టి పేల్చారని ఆరోపణలు చేయడం ఏమిటంటూ కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. రికార్డుల నుంచి ఆ పదాలు తొలగించాలంటూ స్పీకర్‌ను కాంగ్రెస్ సభ్యుడు నాగరాజు కోరారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 2023 ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దీనికి కొన్ని నెలల ముందు లక్షల కోట్ల రూపాయిలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్‌లోని పలు పిల్లర్లు కుంగాయి. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రూ.లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్ట్ నిర్మాణంలో లోపానికి కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే.. దీనిపై న్యాయ విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేసింది. దాదాపు రెండేళ్ల పాటు విచారించిన ఈ కమిషన్.. తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అయితే మేడిగడ్డ పిల్లర్లు కృంగడానికి బాంబుతో పేల్చడమే కారణమంటూ బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది.

# కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు.

# కేసీఆర్ గారుబాగున్నారా

సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ



అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో

ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది.

# ఉద్యోగులకు పీఆర్‌సీ ఏమయ్యింది

బెనిఫిట్స్‌కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్‌సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్‌సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేధికగా గుర్తుచేశారు.

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో

# తీరని అన్యాయం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుం టున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు.ఎవరి హయాం లో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు.

# జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు, రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (ఖీజీపూసజీబజీట ఖీ।టటా) కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు. రాయచోటి అభివృద్ధి విషయాన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు ఇచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రస్తుతం రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. ముఖ్యంగా ఈ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. కానీ మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

## సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

తాజాగా ఓ బాధితురాలకి సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి భారీగా నగదు దోచుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఓ బాధితురాలని డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి 95 లక్షల 75 వేల రూపాయల మోసం చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆమె ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేటుగాళ్ల ఆట కట్టించారు. ఈ కేసులో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. డిసెంబర్ 13వ తేదీన డిజిటల్ అరెస్టుకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేటుగాళ్ల కదలికలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిందితులు భావ్‌నగర్‌కు చెందిన సయ్యద్ సోయబ్, బెలీం అనాస్‌లను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నటించి మహిళను భయపెట్టారు మోసగాళ్లు. భర్తపై కేసు ఉందని అంటూ బెదిరింపులు, నకిలీ కాల్స్ చేశారు నేరస్తులు. కరెన్సీ వెరిఫికేషన్ పేరుతో డబ్బు బదిలీలు చేశారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే దూషిస్తున్నారు. ఆయన తిట్లు నాకు దీవెనలు. నన్ను తిడితే పడతాను కానీ.. కేసీఆర్‌ను అంటే ఊరుకునేది లేదు. ఆయనకు మంచి పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పనులు చేయట్లేదు. కాల్వల కోసం పిలిచిన టెండర్లను రేవంత్ ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని కేటీఆర్ అన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నాటికి, సర్పంచ్ ఎన్నికల నాటికి పరిస్థితులు చాలా మారాయి. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

తిరుమల: శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు. ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు.





# ప్రజావాణి సమస్యల పరిష్కార వేదికగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ప్రజావాణి కి 39 అర్జీలు.**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29:** ప్రజావాణి కార్యక్రమము ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలవాలని,అందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకుసూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డి ఆర్ వో పద్మజారాణిలతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, విద్యుత్, వ్యవసాయ, హార్టికల్చర్, విద్య, హౌసింగ్, లేబర్,పి డబ్ల్యూ డి, మిషన్ భగీరథ, మున్సిపల్, పోలీస్, మైనారిటి వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో 39 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని , అర్జి దారుల సమస్యలను వేగ వంతంగా పరిష్క రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజారాణి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలను వెంటనే ఇవ్వాలి

**ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించె విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి...:సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి.నాగేశ్వరరావు**



బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్లో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి బొల్లారం డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరావు మాట్లాడుతూ గత రెండు నెలలుగా బొల్లారం జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్లకు జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. క్రిస్మస్ పండుగ పూర్తవుతున్న అధికారులు పనిచేయించుకుంటూ జీతాలు ఇవ్వకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గత ఆరు ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్లకు ప్రతి నెల5వ తేదీలోపు జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించే విధంగా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ కార్మికులకు ఇచ్చే యూనిఫామ్, సబ్బులు నూనెలు ఇవ్వాలని అన్నారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో బి.జయ రామ్, సురేందర్ రెడ్డి, మల్లేష్ మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో యాసంగి సరిపడా అందుబాటులో యూరియా

**రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు :కలెక్టర్ పి. ప్రావీణ్య**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబరు 29:** జిల్లాలో ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య భరోసా కల్పించారు. యూరియా కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలలో యూరియా సహా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 4852 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సొసైటీలు, ఆగ్రో కేంద్రాలు, హెచ్ఏసిఏ,డిసిఎంఎస్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు.యూరియా విడతల వారీగా సరఫరా చేయబడుతుందని, రైతులు ఎవరూ ఎటువంటి ఆందోళనకు లేదా అపోహలకు గురికావద్దని తెలిపారు. మంగళవారం ఉదయం 6.00 గంటల నుండి ప్రాథమిక వ్యవసా య సహకార సంఘాలు, డి సి ఎం ఎస్ కేంద్రాలు ఎరువుల విక్రయాలు ప్రారంభించేలా సూచించామని తెలిపారు.ఏదైనా కేంద్రంలో రద్దీ ఎక్కువగా ఉంటే, రైతులు ఎక్కువసేపు క్యూ లో వేచి ఉండకుండా మల్టిపుల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అన్ని పిఎసిస్ , సొసైటీలు మరియు అగ్రో కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా షామియానాలు ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించామని పేర్కొన్నారు.త్వరలో జిల్లాలో కూడా క్యూఆర్ కోడ్ యాప్ ద్వారా రైతులకు ఎరువుల సరఫరాప్రారంభించ బడుతుందని తెలిపారు. రైతులందరూ ప్రశాంతంగా ఉండి, అవసరమైనప్పుడు మాత్రమే యూరియా కొనుగోలు చేయవలసిందిగా ఆమె కోరారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం కొరకు
# గ్రీవెన్స్ డే జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ డిసెంబర్ 29 ప్రభాత సూర్య** : జిల్లా ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై, ప్రజల నుండి వచ్చిన దాదాపు 42 వివిధ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, సైబర్ నేరాలు, ఇతర పోలీస్ సంబంధిత సమస్యలపై ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,“ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. ప్రతి అర్జీపై చట్టపరంగా న్యాయమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీస్ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలి” అని తెలిపారు. గ్రీవెన్స్ డేకు హాజరుకాలేని వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్లో లేదా ఆన్లైన్ ద్వారా తెలియజేయవచ్చని సూచించారు.

# ఇంద్రానగర్ లో ఉచిత వైద్య పరీక్షలు ..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ని సంపూర్ణ సురక్ష కేంద్రం కొండాపూర్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ కు బస్తీ దవాఖాన డాక్టర్ సైదా హుమా కలీం , స్టాఫ్ నర్స్ విజయ, సపోర్టింగ్ శ్యామల ఆశా వర్కర్ నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్ ఆశ ఎస్ఎస్ కే మేనేజర్ మంజుల, ఓ ఓ ఆర్ డబ్ల్యు లక్ష్మి లు పాల్గొన్నారు. హెపటైటిస్ బి అండ్ ఎస్ టి ఐ , హెచ్ఐవి టెస్ట్ గురించి అవగాహన కల్పించారు..ల 1097 సేవల గురించి మరియు 2017 ఆక్ట్ గురించి, తెలిపారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ గా ఉందనీ రిపోర్టు వచ్చిందని, అలాగే హెచ్ఐవి మరియు సి ప్లస్ లతోపాటు బీపీ షుగర్ హెచ్ బి ఎస్ ఏజీ చేసినట్లు. అందరికీ నార్మల్ గా ఉన్నట్లు రిపోర్ట్స్ ఉన్నాయని డాక్టర్ తెలిపారు.



# అందోల్ ఎక్సైజ్ CI సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలి

**కాశపాగ ఇమ్మయ్య ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29 :** రాష్టంలో మద్యం సేవించి అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్న తెలంగాణ రాష్ట్రంలో మద్యాన్ని అరికట్టడానికి ఉన్నటువంటి ఎక్సైజ్ శాఖలో మద్యాం షాపుల అమ్మకాన్ని ప్రోత్సహించిన సీఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యుడు కాశపాగ ఇమ్మయ్య అన్నారు. అయన మాట్లాడుతు నియోజకవర్గంలోని గ్రామాలలో బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగ నడుస్తున్న ఈ వ్యాపారం లో దాన్ని అరికట్టవలసిన అదే శాఖకు చెందిన ఒక ఉన్నత అధికారి బెల్ట్ షాపులని ప్రోత్సహస్తూ మాట్లాడటం విడ్డురంగా ఉందని దీన్ని బట్టి ఆయనకు వైన్స్ షాపులనుండి నెల నెల వస్తున్న మామూళ్ళే కారణమని,గ్రామలలో తాగుడు వల్ల అనేక కుటుంబలు రోడ్ నా పడుతున్న అనేక మంది పిల్లలు తండ్రుల మరణం తో కుటుంబాలు రోడ్డున పడుతున్న వీరికి పట్టదా ఎక్సైజ్ శాఖను ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నడిపిస్తున్నది. బెల్ట్ షాప్ లను అరికట్టడానికె ఆప్కారి శాఖ ఉందని,ప్రోత్సహించడానికి కాదని అయన అన్నారు వెంటనే ఉన్నత అధికారి తక్షణమే గ్రామాలలో నడుస్తున్న బెల్ట్ షాప్ ల పై చర్యలు తీసుకొని నీవరించాలని మా ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాల ప్రాణాలను కాపాడాలని కోరారు.

# కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**నల్గొండ డిసెంబర్ 29 ప్రభాత సూర్య ఉమ్మడి నల్లగొండ జిల్లా :** అడ్డ గూడూరు మండలం కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం నల్లగొండ పట్టణంలోని ఆర్ఎం కార్యాలయంలో ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంచరపల్లి గ్రామానికి గత ఐదు సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇట్టి విషయాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రీజినల్ మేనేజర్ కి లెటర్ రాయడం జరిగిందని ప్రజల సౌకర్యార్థం గట్టుసింగారం, కంచనపల్లి గ్రామాల నుండి వెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై తాము ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ని కలిసి కంచన పెల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని దీనిపై ఆర్ ఎం వెంటనే స్పందించి కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ బెల్లి శ్రీకాంత్ యాదవ్. మాజీ ఎం పి టి సి ఎస్. కే జహంగీర్. వార్డ్ మెంబర్లు చేపూరి అనిల్, చెడే నాగేష్, చెడే కిషోర్, సల్ల లింగయ్య తదితరులున్నారు.

**Public Notice**

This is to inform the General public that my client **Mr. Mohammed Ahmed Turab S/o Mohd Sayecd Uddin Masood,** has entered into agreement of sale & paid amounts to **Ms. P. Shylaja W/o Govu Chandra Shekhar,** for purchase of Plot No. 96, admeasuring 200 Sq.Yards in Survey Nos. 60/AA, 61/A, Situated at Info City of Mallapur village, Balapur Mandal, Ranga Reddy District, Under SRO L.B. Nagar, R.R, District, Telangana. If any person has got any kind of right, title, interest, title whatsoever shall contact me within seven days from this date with originals, otherwise the transaction of sale would be completed thereafter all objections shall be treated as null and void.

**Advocate.**
**MD SARSHAR AHMED,** Advocate
H.No:22-8-506, Purani Haveli, Hyderabad.
**Mobilc:9290445596.**



## హత్నూర ఎస్సైని కలిసిన కాసాల గ్రామ సర్పంచి కోటంల వెంకటేష్..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్29:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ నూతన సర్పంచి గా ఎన్నికైన సందర్భంగా సోమవారం హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డిని కాసాల సర్పంచి కోటంల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి కాసాల గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచి కోటంల వెంకటేష్ ను,ఉప సర్పంచి గంపల కిష్టయ్య ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై నూతనంగా ఎన్నికైన సర్పంచిని అభినందిచారు.ఈ కార్యక్రమంలో వాగుల గడ్డ వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు పాముల సాగర్,సుభాష్,కృష్ణ గౌడ్,గంపల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ..





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్29:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల,దేవులపల్లి,సిరిపురం, తెల్లరాళ్ల తాండా,ఎల్లమ్మ గూడ గ్రామాలలో సోమవారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించినట్లు డా,హేమలత, డా,,సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాల సర్పంచి కోటంల వెంకటేష్,సిరిపురం సర్పంచి భూపాల్ రెడ్డి,దేవులపల్లి సర్పంచి మల్లేశం, వైద్య సిబ్బంది,భాగ్యలక్ష్మి,రాజు, సుధాకర్,నాగేష్ రాజి రెడ్డి,సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవా విహారయాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా నర్సాపూర్ కు చెందిన ఇద్దరు యువకుల మృతి.







**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29 :** విహర యాత్ర కోసం నర్సాపూర్ పట్టణానికి చెందిన కొంతమంది యువకుల బృందం గోవాకు వెళ్లారు. గోవా నుండి తిరుగు ప్రయాణంలో మహారాష్ట్రలోని షోలాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన 15 మంది యువకులు కలిసి మూడు కార్లలో గోవా యాత్రకు వెళ్లారు అక్కడ టూరు ముగించుకుని తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న మూడు కారులో ఒక కారు సోలాపూర్ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో రెహన్, పవన్ కుమార్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన కమ్రుద్దీన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. మరో యువకుడు అఫ్రాన్ కూడా గాయపడ్డాడు. అయితే సంతోషంగా యాత్రకు వెళ్లి వస్తారు అనుకున్న యువకులు విగతా జీవితంలోగా మారారు అన్న వార్త తెలియగానే నర్సాపూర్లో విషాద ఛాయలు అలముకున్నాయి. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి:జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### నలభై లక్షల రూపాయలతో నూతన వాహనాలను కొనుగోలు చేసిన ప్రభుత్వం.

### మున్సిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి పది లక్షల ప్రమాద బీమా పథకం కల్పన

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29 :** సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణకు గాను రూ.40 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నాలుగు పారిశుద్ధ్య వాహనాలను (ట్రాక్టర్లు) మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో టీజీఐసీసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంగారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి పని మరింత సులభంగా, వేగంగా సాగేందుకు ఆధునిక వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ వాహనాల ద్వారా చెత్త సేకరణ, తరలింపు పనులు మరింత సమర్థవంతంగా జరుగుతాయన్నారు. అదేవిధంగా, సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 400 పైచిలుకు మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ, ఆ బీమా పాలసీలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను టీజీఐసీసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సంబంధిత సిబ్బందికి పంపిణీ చేశారు.పారిశుధ్య సిబ్బంది తమ విధులను నిర్వర్తించే సమయంలో





ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదవశాత్తు తాత్కాలిక వైకల్యం, శాశ్వత వైకల్యం కలిగిన లేదా మరణించిన సందర్భాల్లో ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా బాధితుడు లేదా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించ బడుతుందని తెలిపారు.ఈ ప్రమాద బీమా సౌకర్యం ద్వారా సిబ్బందికి భద్రతా భావం పెరుగుతుందని, వారి కుటుంబాలకు కూడా భరోసా కలుగుతుందని నిర్మలా జయప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం, భద్రత పట్ల ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు





రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కీలక తీర్మానాలు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29 :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల ను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు.కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించి కీలక సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువ రించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు.జనవరి 01వ తేదీ నుండి చేపట్టనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ప్రణాళికా బద్దంగా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. అవి ప్రజలకు చేరేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు.బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలని కోరారు. రోడ్డు ప్రమాద బాధితులకు త్వరితగతిన పరిహార మందేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 2023 నుండి 2025 వరకు జిల్లాలో జరిగిన యాక్సిడెంట్ లు, క్షత గాత్రులు, చనిపోయిన వారు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో నమోదైన కేసులు తదితర వివరాలను ఆయన వెల్లడించారు. 2026 లో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, ఆర్టీసీ, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

### క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింపజేస్తుంది

### కాంగ్రెస్ యూత్ నాయకులు నిఖిల్



**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రభాత సూర్య) :** క్రీడలు ఆడడం వలన శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంపొందింపజేస్తుందని హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నిఖిల్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యులు యువత ఐక్యత, శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు డిసెంబర్ 28న రాత్రి బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో క్రికెట్ మ్యాచ్లు ఆడారు. మొత్తం 15 మంది సభ్యులు 2 బృందాలుగా విభజించుకుని, ఉత్తేజకరంగా పోటీపడ్డారు. చివరికి 'స్టార్స్ టీమ్' విజయం సాధించింది. హైదర్ నగర్ డివిజన్ యువజన నాయకులు డి.నిఖిల్ మాట్లాడుతూ యువతలో రాజకీయ ఆసక్తి, సమాజ సేవా భావాన్ని పెంచడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మహేశ్, కిరణ్, రాకేష్, శివ ప్రసాద్, శామ్యూల్, అజ్జు, తరుణ్, టీంకు, మహేందర్, వినయ్, శ్రీను, సాయి టిప్పు, అభి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి ప్రమాద బాధితులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వడం ఇంకెన్నాళ్లు

సిగాచి బాధితులకు కోటి రూ. పరిహారంలో పెండింగ్ డబ్బులు వెంటనే ఇవ్వాలి

హాస్పిటల్, అంత్యక్రియల ఖర్చులు, చట్టబద్ధంగా రావలసిన డబ్బులు కోటి రూపాయల నష్టపరిహారం లో కలపొద్దు..

ప్రమాదం నుండి బతికి బయటపడ్డ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి

సిగాచి యాజమాన్యం సీఈఓ అమిత్ రాజ్ సిన్హా అరెస్ట్ హర్షనీయం

సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఐడిఏ పాశమైలారం క్లస్టర్ కన్వీనర్ అతిమేల మానిక్..

సిఐటియు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29:** సిగాచి ఘోర ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు బలైన ఘటనకు 6 నెలలు గడిచిన బాధితులకు కోటి రూపాయల నష్టపరిహారం పూర్తిగా అందలేదని, పెండింగ్ నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐడిఏ పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సిగాచి పరిశ్రమ ఘోర ప్రమాదంలో 54 మంది కార్మికులు మృత్యువాత పడిన ఘటనకు 6నెలలు అయిన సందర్భంగా పాశమైలారం పారిశ్రామిక వాడలోని బిపిఎల్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ సిగాచి ఫార్మా పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు మృతి చెంది ఆరు నెలలు గడిచిన తర్వాత కంపెనీ సీఈవో అమిత్ రాజ్ సిన్హా ను అరెస్ట్ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకున్నారని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం వర్షించదగ్గ విషయమని అన్నారు. కానీ బాధిత కుటుంబాలకు ప్రకటించిన కోటి రూపాయల నష్టపరిహారం నేటికీ పూర్తిగా ఇవ్వలేదని అన్నారు. పూర్తి నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యం, అంత్యక్రియల కు ఆయన ఖర్చులు చట్టబద్ధంగా కార్మిక కుటుంబాలకు రావాల్సిన డబ్బులు నష్టపరిహారంలో కలపొద్దని అన్నారు.. అధికారులు వీటన్నిటిని కోటి రూపాయల్లో కల్పి చూపిస్తున్నారని అన్నారు. ప్రమాదం నుండి బతికి బయటపడిన కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేయడంతోనే పూర్తిగా ఖాళీ బూడిదైనా డీఎన్ఏకు దొరకని 8 మంది బాధితులకు డెత్ సర్టిఫికెట్స్ ఇచ్చారని అన్నారు. వారికి మిగతా పరిహారం వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ ఘోర ప్రమాదంపై జరిపిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని అన్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోని అరెస్టు చేసి జైలుకు పంపినంత మాత్రాన సరిపోదని పరిశ్రమల్లో ప్రమాదా లను అరికట్టేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రాజు నాయకులు వెంకటేష్, శేఖర్ రెడ్డి,ప్రవీణ్ సతీష్,శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి,రాము, శ్రీనివాస్, చంద్ర య్య, ప్రభు, అన్నాజీ రావు,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ డోర్ లో నుంచి పడి మహిళ మృతి

**గండిపేట్, సూర్య ప్రతినిధి:** లిఫ్ట్ డోర్ తెరిచి ఉందని అందులో కాలు పెట్టి కింద పడిన సంఘటనలో ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీ సమీపంలో మూన్ రాక్ అపార్ట్మెంట్లో తన కొడుకు దగ్గరికి ఒక శుభకార్యానికి లక్ష్మమ్మ,లింగయ్యలు వచ్చారు.తన కొడుకు ఇంటికి వచ్చి శుభకార్యం కార్యక్రమం ముగించుకొని తిరిగి షామీర్పేట్ లో తన నివాసానికి వెళ్తున్న సమయంలో అపార్ట్మెంట్ లో ఉన్న లిఫ్టు వద్దకు వచ్చి లిఫ్ట్ డోర్ ఓపెన్ ఉందనుకొని లక్ష్మమ్మ అందులో కాలు పెట్టింది.దీంతో ఒక్కసారిగా లిఫ్టో కిందపడి మృతి చెందింది.అపార్ట్మెంట్లో ఉన్న లిఫ్టును మెయింటెనెన్స్ కూడా లేకపోవడంతో పాటు లక్ష్మమ్మ వయసు 60 సంవత్సరాలు పైబడి ఉంటాయి.ఒక్కసారిగా భార్య గిఫ్ట్ లో పడి మృతి చెందగానే లింగయ్య బోరుమని ఏడ్చాడు.వెంటనే అపార్ట్మెంట్లో ఉన్న స్థానికులు చూసి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.అయినప్పటికీ లక్ష్మమ్మ మృతి చెందినట్టుగా వైద్యులు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ముగిసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు

బహుమతులు అందజేసిన బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ లో మూడు రోజుల నుండి ఏడవ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోటీలు చివరికి రావడంతో హెూరాహెూరీగా కొనసాగింది. ఫైనల్ లో సాయిల్ సింగ్ రవీందర్ పైల్వాన్ తాలింపు దూల్పేట్ ఘనవిజయం సాధించాడు. గంగపుత్ర సంఘం ఓల్డ్ సిటీ చివరి వరకు పోరాడి రెండో స్థానంలో మహేందర్ వీరాభిమాని నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్ పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి తాను ముఖ్యఅతిథిగా రావడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్క యువకుడు మద్యానికి డ్రగ్స్ కు బానిస కాకుండా కుస్తీ పోటీల్లో పాల్గొని దేశంలో ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చినా యువకులు ముందుండి పోరాడాలని అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం నించోవాలని యువకులకు పైల్వాన్లకు సూచించారు.



## రాజేంద్రనగర్‌లో నవ వధువు మృతి



**గండిపేట్, సూర్య ప్రతినిధి:** నవ వధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని డైరీ ఫార్మ్ సమీపంలో గోల్డెన్ హైట్స్ కాలనీలో ఐశ్వర్య(22) యువతిని రాజు అనే యువకుడు ప్రేమించి గత నెల రోజుల క్రితం వివాహం చేసుకున్నాడు. ఉదయం పుట్టింటి నుంచి తన నివాసంకు వచ్చి కింద పడి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కొట్టి చంపాడని ఆరోపిస్తున్నారు. నెల రోజుల్లోనే కట్నం కోసం పలుసార్లు తన ఇంటికి కొట్టి పంపించినట్టుగా కుటుంబ సభ్యులు తెలిపారు. పలుసార్లు ఇబ్బంది కూడా పెట్టినప్పటికీ ఒకసారి భరించుకోలేక కన్నతల్లికి చెప్పింది, దీంతో కుటుంబ సభ్యులంతా మందలించి ఐశ్వర్యను తన ఇంటికి పంపారు. ఉదయం ఐశ్వర్య ఇంటి నుంచి తిరిగి ఉదయం 5 గంటల సమయంలో తన పుట్టింటి నుంచి తన నివాసానికి చేరుకున్నారు. ఒక్కసారిగా తన నివాసంలో ఐశ్వర్య కింద పడి మృతి చెందింది. కుటుంబ సభ్యులు కట్నం వేధింపుతోనే చంపాడమే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్కు చేరుకున్న ఐశ్వర్య కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత దర్యాప్తులో అనేక విషయాలు



## రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

ఎస్సీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తాం

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (ప్రభాత సూర్య) :** రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎంఎస్యుఐ నాయకులు గొల్ల జాన్. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20% ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని అన్నారు. రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు.

## నార్సింగ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా కృష్ణమోహన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా కృష్ణ మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడం పట్ల మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తంచేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగ్ సర్కిల్%-%45 డిప్యూటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు కృష్ణమోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.కాగా మణికొండలో గల నార్సింగ్ సర్కిల్ కార్యాలయంలో కలిసిన ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్దోలు శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్, జోనల్ కార్యాలయాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి

అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, సర్కిల్ మహనీయుల జయంతుల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్

**గండిపేట్, సూర్య ప్రతినిధి:** ప్రజల సౌకర్యార్థం సర్కిల్ కార్యాలయం,జోనల్ కార్యాలయాన్ని ఒకే వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, సర్కిల్ మహనీయుల జయంతుల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సర్కిల్ కార్యాలయం, జోనల్ కార్యాలయం ఇక్కడే నిర్వహించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు ఈ కార్యాలయాలను అందుబాటులో ఉంచితే గతంలో మాదిరిగానే కార్యకలాపాలనునిర్వహించడం జరుగుతుందన్నారు. అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, డిప్యూటీ కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.



# మహిళ హత్య కేసులో 14 ఏళ్ల తరవాత తీర్పు

## హంతకుడికి మరణశిక్ష విధించిన కోర్టు

హైదరాబాద్,డిసెంబర్ 29(ఆర్ఎన్ఎ):సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్‌లో 2011లో చోటుచేసుకున్న దారుణ హత్యకేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఈ కేసులో నిందితుడు కరణ్ సింగ్ అలియాస్ కమ్మ సింగ్‌కి కోర్టు మరణశిక్ష విధించింది. మూడో అదనపు డిస్టిక్ట్ జడ్జ్ మండా వెంకటేశ్వరరావు ఈ కేసులో తుది తీర్పు ఇచ్చారు.మహిళను కత్తితో దారుణంగా పొడిచి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగినట్లు విచారణలో తేలింది. అప్పటి సనత్‌నగర్ పోలీస్ కానిస్టేబుల్ కప్పరి రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తు సమయంలో పటిష్టమైన ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలైంది. నిందితుడికి మరణ శిక్ష విధించడంతో 14 ఏళ్ల తర్వాత బాధితురాలికి న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు. సీపీ అవినాశ్ మొహంతి ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ తీర్పుతో మహిళలపై జరిగే హింస ఘటనలపై చట్టపరమైన దృఢమైన సందేశమని పోలీసులు వ్యాఖ్యానించారు.

# తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం

## అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత

**కరీంనగర్:** తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాని ఆదివారం మండల సర్పంచుల ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా తాట్ల తిరుపతి, గౌరవ సలహాదారురాలిగా సురం స్వప్న మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మామిడి మమతా సతీష్, కనకం లక్ష్మి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆవుదుర్తి రామకిషన్, కోశాధికారిగా గోదరి శోభారాణి రవి, కార్యదర్శిగా పిస్క సౌజన్య కృష్ణ కిషోర్, దుర్గం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే పెద్దపల్లి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా తలారి స్వప్న-సాగర్ (అందుగులపల్లి) రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఫోరం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుమ్మడి సోని విజయ్ (రాగినేడు), ఉపాధ్యక్షులుగా గున్నాల రాములు (కనగర్తి), కేశవేని అశోక్ యాదవ్ (మూలసాల), గుర్రం శ్రీధర్ (మారేడుగొండ), వంగ అనిల్ (భోజన్నపేట), పాలేటి వెంకటేష్ యాదవ్ (గౌరెడ్డిపేట), ప్రధాన కార్యదర్శులుగా గాజుల ప్రవీణ్ కుమార్ (కాపులపల్లి), కొండ శ్రావణ్ కుమార్ (రంగాపూర్), సిలారపు శ్రీనివాస్ (కొత్తపల్లి), కార్యదర్శులుగా మిట్టపల్లి వెంకటేష్ (పెద్దబొంకూర్) సుద్దాల స్రవంతి వెంకటేష్ (అప్పన్నపేట), బీటి అశోక్ (కుర్మపల్లి), తొగరి రాజేశం (గుర్రాంపల్లి), సంయుక్త కార్యదర్శులుగా పర్స లక్ష్మి-శంకరయ్య యాదవ్ (పెద్దకల్వల), బోయిని ఓదెలు (గోపయ్య పల్లి), కోశాధికారిగా పంబాల రాజు యాదవ్ (బొంపల్లి), సహాయ కార్యదర్శి గా కలవేని అనూష (ముత్తారం), మడుపు జయలక్ష్మి (రాంపల్లి)ని ఎన్నుకున్నారు.

# సాయిబాబా దేవుడు కాదంటూ ప్రచారం

## సినీనటి మాధవీలతకు బిగ్ షాక్

## సరూర్‌నగర్ పోలీసుల కేసు నమోదు



**హైదరాబాద్:** ప్రముఖ సినీనటి మాధవీలతకు బిగ్ షాక్ తగిలింది. ఆమెపై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సోషల్ మీడియాలో సాయిబాబా దేవుడు కాదని తప్పుడు ప్రచారాలు, వ్యాప్తి చేసినందుకు మాధవీలతపై కేసు నమోదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... నటి మాధవీలతతో పాటు, ఈ ప్రచారానికి పాల్పడిన పలువురు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కూడా ఈ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారు పెట్టిన పోస్టు వల్ల ప్రజల భావోద్వేగాలకు నష్టం జరిగిందని ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మాధవీలతతో పాటు మిగతా యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులోని ఇతర వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో వారి సోషల్ మీడియా ఖాతాలపై నిఘా పెట్టినట్లు సమాచారం. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

## కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని

**హైదరాబాద్:** కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు.

# ఎపిలో మందుబాబులకు శుభవార్త

## రాత్రి 12 గంటల వరకు మద్యం విక్రయాలు

అమరావతి: నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతుల ప్రకారం.. డిసెంబర్ 31 మరియు జనవరి 1 రాత్రుల్లో మద్యం దుకాణాలు అర్ధరాత్రి 12 గంటల వరకు విక్రయించవచ్చు. అలాగే బార్లు, (ఇన్-హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలకు రాత్రి 1 గంట వరకు మద్యం విక్రయాలు, సర్వీస్‌కు అనుమతి ఇచ్చారు. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలు చేసిన విధానాన్నే ఈ ఏడాదీ కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# సనాతన హిందూ ధర్మపరిరక్షణ

## దారితప్పిన వాళ్లకు అఖండ-2 కనువిప్పు కావాలి

## బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్



హైదరాబాద్,డిసెంబర్ 29(ఆర్ఎన్ఎ): ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ -2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్‌ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి 'అఖండ 2 -తాండవం' సినిమాను బండి సంజయ్ సోమవారం వీక్షించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాశ్, అధికార ప్రతినిధి జె.సంగప్ప, జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్‌తో సహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్‌తో కలిసి ఈ సినిమాను చూశారు. అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు.'అఖండ- 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లు ఉన్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే... దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా చూపించిన సినిమా అఖండ- 2. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే... ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవారే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ -2 తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడుపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలని అఖండ-2 చెబుతోంది' అని బండి సంజయ్ ప్రశంసించారు.'భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే.... సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే.. ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన దృశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్‌ను పరిపాలిస్తున్నారు కాబట్టే వ్యాక్సిన్‌ను అందించగలిగాం. సైంటిస్టులను ప్రోత్సహించాం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్‌లో ఉంది. ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్‌ను పరీక్షించారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.'అఖండ -2 తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. 'సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలని బండి సంజయ్ సూచించారు.

# డబ్బుల కోసమే జీహెచ్ఎంసీ డీలిమిటేషన్

## అడ్డగోలుగా విభజించి పడేశారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ



**హైదరాబాద్:** జీహెచ్ఎంసీని అడ్డగోలుగా విభజించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ కేవలం డబ్బుల కోసం చేస్తున్నదనే అని అన్నారు. మర్చంట్ బ్యాంకర్ బ్రోకర్ చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోర్త్ సిటీ అని పెట్టాడని.. దాన్ని కూడా తొందరలో ఏదో కార్పొరేషన్ చేస్తాడు కావచ్చుని ఎద్దేవా చేశారు. ఏం చేసినా శాస్త్రీయంగా ఉండాలని.. కానీ ఇష్టమొచ్చినట్లు చేస్తే ఊరుకోరని తెలిపారు. వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజనపై సభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. చర్చలో అన్ని విషయాలపైనా తాము మాట్లాడతామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం ఏం చే?కుంటారో.. ఎవరికి లాభం చేకూర్చేలా చేసుకుంటారో వాళ్లిష్టమని అన్నారు. కానీ తమకు మాత్రం 2016లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నిక చారిత్రాత్మక ఎన్నిక అని తెలిపారు. అలాంటి ఎన్నికలు ఇప్పటివరకు చూడలేదని.. మళ్లీ చూడబోమని చెప్పారు. గతంలో ఓల్డ్ సిటీలో కూడా బీఆర్ఎస్ రెండు సీట్లు గెలిచామని గుర్తుచేశారు. గతంలో మేం గెలిచిన సీట్లు ఇంకా ఎవరు గెలవలేరని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి షేక్‌హ్యాండ్ ఇవ్వడంపైనా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ అంటే గౌరవం ఉంటే చాలని అన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ప్రతి ఒక్కరికీ గౌరవం ఉంటుందని తెలిపారు.

# ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో బిఆర్ఎస్

## గట్టిగా తిప్పి కొట్టాలన్న సిఎం రేవంత్

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రులతో సీఎం భేటీ సందర్భంగా సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రులు సమాయత్తం కావాలన్నారు. జిల్లాల వారీగా మంత్రులు ఎదురుదాడికి సిద్ధం కావాలని సూచించారు. సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ముఖ్యం అన్నారు. ప్రతిపక్షం అడిగే ప్రతీ అంశానికి సమాధానం ఇవ్వాలన్నారు. జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందన్నారు. మరోవైపు స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం ప్రారంభమైంది. దీనికి మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ తరఫున హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో అసెంబ్లీ పని దినాలు, అజెండా ఖరారుపై చర్చించారు.

# ఉద్యోగుల గురించి మొసలి కన్నీరు

## హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు

హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలపై మాజీ మంత్రి హరీశ్‌రావు శాసనసభలో చేసిన వ్యాఖ్యలను మంత్రి శ్రీధర్ బాబు తిప్పికొట్టారు. ఉద్యోగుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మొత్తం ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నట్లు హరీష్ పేర్కొన్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని కోరారు. పింఛన్ బకాయిలు రావట్లేదని 39 మంది విశ్రాంత ఉద్యోగులు మరణించారని హరీశ్‌రావు అన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఉద్యోగుల గురించి హరీశ్‌రావు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

# బోగస్ ఏజెంట్ల మోసంలో పడవద్దు

## అసెంబ్లీలో మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రవాసుల సమస్యలు వినేందుకు ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గల్ఫ్ వెళ్లే కార్మికుల సమస్యలనూ పరిష్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ ప్రజల ఇబ్బందులను పలువురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా.. మంత్రి పొన్నం స్పందించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో నైపుణ్యాలను బట్టి ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు. టామ్ కామ్ ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని సూచించిన ఆయన.. ఇందులో శిక్షణ తీసుకొని ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. నైపుణ్యం కలిగిన యువతకు గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గల్ఫ్ బాధితుల కోసం తెలంగాణలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉంటే బావుంటుందని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సూచించారు. అక్కడ కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. శాసనసభ జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. మన ఊరు-మన బడికి నిధులు రావడం లేదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ పునర్విభజనలో కొన్ని డివిజన్లలో ఓటర్ల శాతంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని.. వాటిపై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలన్నారు.

### అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌ల యత్నం

### అడ్డుకుని తరలించిన పోలీసులు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు అడ్డుకున్నారు. అయితే, తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో అసెంబ్లీ వైపు కదులుతున్న వారిని గన్‌పార్క్ దగ్గర పోలీసులు అరెస్ట్ చేశారు. పలువురు మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకుని అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి రెండేళ్లు అవుతోంది.. ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని వాపోయారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.

## ఎడిటోరియల్

ఇంటి నుండి క్రమశిక్షణ మొదలవుతుంది. బాల్యంలో తల్లి మార్గదర్శి. ఆమె ఏం చెప్పినా పిల్లలు తప్పకుండా పాటిస్తుంటారు. ఆ తర్వాత తండ్రి పాలనలో పిల్లలు ఎన్నో నేర్చుకుం టున్నారు. ఇది మన భారతీయ సంస్కృతి. విద్య, వినయం, వస్త్రధారణ ఇవన్నీ ముందుగా తల్లి ద్వారా పిల్లలు నేర్చుకుంటారు. ముఖ్యంగా పిల్లలు తల్లిని గమనిస్తుంటారు. ఆమె కట్టు బొట్టును ఇష్టపడతారు. ఏమరు పాటులో ఎప్పుడైనా తల్లి ముఖంలో బొట్టు కనబడకపోతే చిన్నారి చేతులతో బొట్టు తెచ్చి పెడతారు. ఇది అందరికీ అనుభవమే. చీర కొంగు కాస్త పక్కకు జరిగితే, ఆ బిడ్డడు ముఖ్యంగా మగ పిల్లవాడు తల్లి కొంగు సరి చేస్తాడు. వాడికి తెలియకుండానే తల్లి బాగుండాలి అని కోరుకుంటాడు. ఇవన్నీ ఏ రాజ్యాంగం లోనూ రాసి ఉండవు.

# ఏ వలువల విలువలు తెలుసుకోండి

స్వేచ్ఛ..అంటే అర్థనగ్న ప్రదర్శన కారాదు.. రచన: లక్ష్మీ మదన్



కాలక్రమేణా నేర్చుకుంటున్నాము. అనాదిగా ఆకులు కట్టుకున్న మనిషి మెల్లమెల్లగా వస్త్రాలను ధరించడం ఎలా నేర్చుకున్నాడో ,అలాగే నెమ్మదిగా ఈ తరంలో కొందరు ముందుకు వెళ్లకుండా మళ్లీ ఆదిమానవుడి వైపు వెళ్ళిపోతున్నారు. స్వేచ్ఛ అనేది ఒకరు ఇస్తే వచ్చేది కాదు. మనకి మనం నియంత్రించుకునేది. 'నీ ఇష్టం వచ్చినట్లుగా ఉండు' అని చెప్తే, పరిమితులు దాటి ఉండమని చెప్పడం కాదు. నువ్వు ఎలా ఉండాలో నిర్ణయించుకోవాలి అని అర్థం. నీ శరీరాన్ని నలుగురిలోకి వెళ్ళినప్పుడు ఎలాంటి దుస్తులతో అలంకరించుకోవాలి అనేది ఆలోచించుకోవాలి. నలుగురిలోకి వెళితే నీకు నచ్చిన బట్టలు కాదు కట్టు కోవాల్సింది. ఏ వలువ ధరిస్తే విలువ పెరుగుతుందో అది ఆలోచించు కోవాలి. అలాగని చీరలే కట్టుకోవాలి అనే సిద్ధాంతం ఎక్కడా లేదు. నిండుగా ఉన్న ఏ వస్త్ర ధారణ ఏదైనా స్త్రీకి అందమే! ఇంట్లో తల్లిదండ్రులకు కూడా పిల్లల వస్త్రధారణ గురించి చెప్పే హక్కు లేదు అనడం ఎంతవరకు సబబు? రేపు ఆ పిల్లలు ఏ విధంగానైనా నష్టపోతే తల్లిదండ్రులకే కదా బాధ కలిగేది. ఇలా మాట్లాడిన వాళ్లు వచ్చి రక్షణ కల్పిస్తారా? కొందరు వితండ వాదనలు చేస్తారు. ఎన్నో ఆకృత్యాలు పిల్లలు వృద్ధుల మీద జరుగుతున్నాయి. మరి వాళ్లే దుస్తులు ధరించారని? అని. దానిని ఈ విషయంతో ముడి పెట్టవద్దు. మనిషి మృగంగా మారినప్పుడు అలాంటి ఆకృత్యాలు జరుగుతాయి. సమాజంలో ఉన్నప్పుడు మనిషి లోపల ఉన్న వికృతమైన కోరికను స్పృషించడం ద్వారా తీర్చుకోవాలని ప్రయత్నం చేస్తాడు. నా స్వేచ్ఛ నా ఇష్టం అనేది ఎవరికి వర్తించదు. ఆ స్వేచ్ఛ కావాలనుకుంటే ఇంటి వరకే పరిమిత చేసుకోవాలి. సభ్య సమాజంలో ఉన్నప్పుడు కొన్ని పరిమితులను పాటించాలి. అర్థనగ్న వస్త్రధారణ చేసుకొని, వారితోపాటు రక్షించే వారిని వెంట తీసుకొని వెళ్లాలట? ఆ వెంట తీసుకెళ్లే రక్షకుల బదులుగా నిండుగా వస్త్రం కప్పుకుంటే ఎంతో మేలు కదా! చిన్న విషయాన్ని అంత పెద్దదిగా ఎందుకు ఆలోచించాలి?

విలువైన వస్తువులన్నీ లాకర్లలో పెట్టుకుంటాము. ఇంట్లో భద్రంగా దాచుకుంటాము. కానీ శరీర భాగాలు అంతకన్నా విలువ లేనివా? వాటిని నిర్లజ్జగా ప్రదర్శించడం ఎంతవరకు సమంజసం? ప్రతి ఒక్కరూ న్యాయం వైపు స్పందిస్తారు. అలాగే న్యాయం వైపే స్పందించారు. ఒక మహిళ మరో మహిళను సపోర్టు చేయడానికి ఇష్టపడుతుంది. కానీ పరిమితులు దాటిన మహిళలను ఏ మహిళ సపోర్ట్ చేయడానికి ఇష్టపడదు. మన ఇంట్లో నాన్న ,అన్న, తమ్ముడు, కొడుకు ఎవరికైనా మనకి హితవు చెప్పే హక్కు ఉంది. ఎందుకంటే వారిలో ప్రేమ, ఆప్యాయత తమ వారి రక్షణ బాధ్యత ఇవన్నీ ఉంటాయి. తన వారికి ఏమైపోతుందో అనే ఆందోళన కూడా ఉంటుంది. ఫలానా వారి ఇంటి ఆడపిల్ల అంటే గౌరవంగా చూడాలి అని ఆకాంక్ష కూడా ఉంటుంది. అదంతా తప్పేమీ కాదు. దానిని భూతద్దంలో నుండి చూసి స్పందించాల్సిన అవసరం లేదు. అవును మన వాళ్లు మనకు చెప్పే తీరుతారు. అలాగే సమాజంలో అలాంటి స్థానాన్ని తీసుకొని మంచి చెప్తే అర్థం చేసుకొని ఆచరించి చూపించాలి. అంతేకానీ పంతానికి పోయి మరింత నిర్లజ్జగా వ్యవహరిస్తా మంటే రేపు నష్టపోయేది వారే. రేపటి తరానికి వారు చేయబోయే నష్టం చాలా ఎక్కువ. రేపు వారి పిల్లల దృష్టిలో కూడా చులకన అయిపోతారు. ఇలా ఆలోచిస్తే ఏ మహిళ అసహ్యమైన దుస్తులు వేసుకొని నలుగురులోకి రారు. ఆడవాళ్ళకే ఆంక్షలా? అనే ప్రశ్న వేస్తున్నారు. మరి ఎక్కువగా ఆడవాళ్ళకే నష్టం జరుగుతుంది. ఇంట్లో తల్లిదండ్రులు మగవాళ్ళకి కూడా చెప్పే తీరుగా చెప్తుంటారు. కానీ నలుగురిలో ఒక వస్త్రం జారిపోతే మగవాడు పెద్దగా ఇబ్బంది పడడేమో! మరి అదే స్త్రీ కి ఎలా ఉంటుంది? ప్రాణం పోయినట్లుగా అనిపిస్తుంది. ఇక విషయం మీద మహిళలతో పాటు పురుషులు కూడా మంచిగా స్పందిస్తున్నారు అంటే ఇంకా అర్థం కావడం లేదా? మా స్వేచ్ఛ మాకు ఉండాలి అని అనుకున్నప్పుడు అవతల చూసే వారి కళ్ళు వాళ్ల స్వేచ్ఛ కోరుకుంటాయి! వెనకట ఒక సామెత ఉంది

చింత కాయలకు ఆజ్ఞ కాని, గుటకలకు కాదు కదా అని! అంటే ఒక చెట్టుకు చింతకాయలు ఉంటే అవి కోసుకుంటే మనం ఉల్లంఘన చేసినట్లే. కానీ అవి చూసి నోరూరుతే ఆ తోటమాలికి అవసరం లేదు కదా! ఇది ఈనాటి సామెత కాదు ఏనాటిదో! మన పెద్దలు ఇలాంటివి ఊరికనే చెప్పారా? నీ వస్త్రధారణ చూసి అవతలి వారు గుటకలు వేయడంలో వారి స్వేచ్ఛ అది.. మహిళా వాదులం అంటూ ఇష్టమున్న వ్యాఖ్యలను చేయడం మానుకొని, సమాజానికి ఏది ఉపయోగమో అది చేయండి. ఎంతోమంది మహిళా వాదులు చాలా మంచిగా విషయాలు అర్థం చేసుకుని సమాజానికి వివరిస్తున్నారు. ఇది చాలా మంచి పరిణామం. ఎక్కడ ఆడవాళ్లు గౌరవింప పడతారో అక్కడ దేవతలు పూజింపబడతారు. గౌరవింపబడేలాగా మనం ఉండాలి. అలాగే మగవారి దృష్టి కోణం కూడా మారాలి.

ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత

యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా



# ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రం

## వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచే రోజు.. 30న ముక్కోటి ఏకాదశి పర్వదినం

మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుజేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరుపతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం

కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది. గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.

**బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు.**

హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది. శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళులర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి

# హిందువులు లక్ష్యంగా బంగ్లాలో దాడులు !

చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమర్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్షా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది.



హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు. విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హాదీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హాదీ హత్యానంతరం వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు. మొత్తంగా బంగ్లను ఇలాగే వదిలేస్తే దారుణాలు పెరుగుతాయని గుర్తించాలి.

# ఏపుగా పెరిగిన చెట్లను అనుమతులు లేకుండా నరికివేత

హైదర్‌గూడ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంతంలో చెట్ల నరికివేతలు

నిర్వహణకు అడ్డు వస్తున్నాయని నరికివేతలు

చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు





**గండిపేట్ సూర్య ప్రతినిధి:** ఏపుగా పెరిగిన చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు తమ ఇష్టానుసారం నరికి వేతలను చేపడుతున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నాటిన మొక్కలు ఇప్పుడు ఏపుగా పెరిగితే తమ నిర్వహణకు అడ్డుగా వస్తున్నాయని చెప్పి కొందరూ నరికేస్తున్నారు. ఏపుగా పెరిగి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలి తప్ప ఇలా నరికివేస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంపై పర్యావరణ ప్రేమికులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతి లేకుండా భారీ వృక్షం నరికివేత**

హైదర్‌గూడ ప్లజెంట్ పార్కు సమీపంలో పల్లవి ఇంటర్నేషన్ స్కూల్ కొనసాగుతుంది. అనేక సంవత్సరాల నుంచి ఇక్కడ ఏపుగా పెరిగిన భారీ వృక్షం ఉంది. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ గతంలో కొద్ది ప్రాంతంగా ఉన్నా ప్రస్తుతం విస్తరిస్తు భారీ ఎత్తున కొనసాగిస్తున్నారు. నూతనంగా కడుతున్న భవనం ముందు ఉన్న భారీ వృక్షం అడ్డు వస్తుందని నరికివేతకు గురి చేశారు. ఒక చెట్టును నరకాలంటే అనుమతులు తీసుకోవాలి కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రై వేటు వ్యక్తులతో భారీ వక్షాన్ని నరికి వేయించారు. ఇదేమని ప్రశ్నించిన స్థానికులతో వాగ్వాదానికి దిగుతూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు వెల్లడిస్తున్నారు. తాము ఈ ప్రాంతంలో లక్షలు పెట్టి స్థలం కొనుగోలు చేసి పాఠశాలను నిర్వహిస్తున్నామని తమకు అడ్డుగా ఉన్న వృక్షాన్ని తొలగించి తమ వ్యాపారం చేసుకుంటే తప్పేమిటి అని దురుసు ప్రవర్తన వ్యవహరిస్తున్నారు.

### ఎంతో మందికి నీడనిచ్చేది...

పల్లవి స్కూల్ ప్రాంతంలో ఉన్న చెట్టు ఎంతో మందికి నీడను ఇచ్చేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరుతో చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. అప్పుడు ఎంతో మంది ముందుకు వచ్చి పది సంవత్సరాల క్రితం మొక్కలు నాటుతూ వాటిని సంరక్షించారు. బీఆర్ఎస్ హయాంలో చెట్లను నరకాలి అంటే అనేక అనుమతులు తీసుకోవాల్సి ఉండేది కానీ ఇప్పుడు అధికారుల చేతులు తడిపితే చాలు అటు వైపే చూడని పరిస్థితి ఏర్పడుతుంది. పచ్చదనం ఎంతో అవసరం అని చెట్లను పెంచితే వాటిని ఇలా తొలగిస్తున్న ప్రభుత్తవం అధికారులు నిమ్మకునీరెత్తకుండా ఉండడం సోచనీయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భారీ వృక్షాన్ని అనుమతులు లేకుండా తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి.



**కొమ్ముల నరేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, అత్తాపూర్.**

# నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి....

హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు....

కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి...

మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్...



**మాదాపూర్ ప్రభాత సూర్య:** నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని మాదాపూర్ సీ.ఐ. కృష్ణ మోహన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాలని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు. మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీ.ఐ. కృష్ణ మోహన్ హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు. అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. ఈవెంట్స్ నిర్వహించే నిర్వాహకులు కారు వాలెట్ పార్కింగ్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. పరిమితి కి మించి డీజే సౌండ్ వాడరాదని, ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, లేదా అత్యధిక సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం అన్నారు . ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా జదారోగ్యంతో బాదపడుతున్నవారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి ముప్పువాటిల్లే అవకాశం ఉండన్నారు..

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి.......**

పోలీస్ స్టేషన్ పరిధిలలో నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుందని కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ. చా. తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు తెలిపారు. ప్రధాన ఆంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్. రోడ్లపై పోలీస్ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నట్లు సీఐ తెలిపారు. పోలీస్ నిబంధనలు. ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుపుతూ పలు సూచనలను చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం, మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుండని కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దని కోరారు. పట్టుబడితే మైనరుపై, వాహనం యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలను శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ వారికి సహకరించలని సీ. ఐ. కృష్ణ మోహన్ కోరారు.

# రాష్ట్రంలో ఈ నెల 31వ తేదీ వరకు చలి తీవ్రత

**హైదరాబాద్ డిసెంబర్ 28:** రాష్ట్రం చలి గాలులతో గజగజ వణుకుతుంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో ప్రజలు బయటకు రా వాలంటేనే జంకుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలకు తోడు చలి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారు. ఉదయం 11 గంటలు అయినా చలి తీవ్రత తగ్గకపోవడం, మధ్యాహ్నం ఒక్కసారిగా ఎండవేడి వాతావరణం, సాయంత్రానికే మళ్లి చలి ప్రారంభం కావడంతో చిన్నారులు, వృద్ధులు, మ హిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో ఈ నెల 31వ తేదీ వరకు ఈ చలి తీవ్రతం కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు పెరిగి చలి తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. జనవరి నెల ప్రారంభంలో సాధారణ శీతాకాలం ఉన్నా, సంక్రాంతికి మళ్లీ చలి పెరిగి, చివరి వారం నుంచి తగ్గుముఖం పడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయి. దీంతో నాలుగైదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 3 నుండి 4 డిగ్రీలు తక్కువ నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో శనివారం ఉదయం వరకు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో 7.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా, సంగారెడ్డి 7.6, ఆదిలాబాద్ 8.8, రంగారెడ్డి 9.2, సిద్దిపేట 9.4, కామారెడ్డి 9.5, నిర్మల్ 10 డిగ్రీల ఉష్ణోగత్రల నమోదయింది.



# వీధి కుక్క దాడిలో చిన్నారికి గాయాలు



**గండిపేట్ సూర్య ప్రతినిధి:** ఓ మూడు సంవత్సరాల చిన్నారిపై వీధి కుక్క దాడి చేసిన సంఘటన అత్తాపూర్‌లో చోటు చేసుకుంది. అత్తాపూర్ వాసుదేవ్‌రెడ్డినగర్ కాలనీలో నిత్యశ్రీ ఆదివారం మధ్యాహ్నం ఆడుకుంటుంది. ఈ సమయంలో ఓ వీధి కుక్క అక్కడకు చేరుకోని ఆడుకుంటున్న నిత్యశ్రీపై దాడికి పాల్పడింది. చిన్నారి ముఖంపై తీవ్రగా గాయాలు చేసింది. దీనిని గమనించి స్థానికులు వెంటనే కుక్కను తరలివెళారు. అప్పటికే నిత్యశ్రీకి తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. గాయాలు ఎక్కువ కావడంతో డాక్టర్లు 18 కుట్లు వేశారు. ప్రస్తుతం చికిత్స పొందుతుందని ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు తెలిపారు.

**జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు...**

అత్తాపూర్ వాసుదేవ్‌రెడ్డినగర్ కాలనీ వాసులు జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చలనం లేదని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతోనే వీధికుక్కల దాడులు పెరుగుతున్నాయని వెంటనే వీటి నుంచి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోకపోతే జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా చేస్తామని తెలిపారు.

# సుజాతమ్మ అన్ని తెలుసుకొని మాట్లాడాలి

**బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి**



**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** మురికి కాలువ సుజాతమ్మ స్థాయికి మించి మాట్లాడే ముందు అన్ని తెలుసుకొని మాట్లాడాలని మణికొండ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉప్పల్ భగత్, హైదరాబాద్ లో కోట్ల రూపాయల విలువ గల 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్యవైశ్య మహాసభ కమిటీ వారికి కేటాయించిన సంగతి తెలుసా అని ప్రశ్నించారు. తెలిసుంటే నువ్వు ఓరుగ బెడుతున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ నుండి నిధులు విడుదల చేసి కుల సోదరులకు మంచి చేసే బుద్ధి, జ్ఞానం మాత్రం లేదన్నారు. కనీసం రెండు సంవత్సరాల నుండి నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు మీరు, మీ ప్రభుత్వం ఏమి చేసినారో కాస్త ఆలోచించు మురికి కాలువ సుజాత. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికలకు 2014, 2018, 2023 లో మీ కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా ఆర్య వైశ్యులకు కేటాయించలేదన్న సత్యం తెలుసుకో అని అన్నారు. మురికి కాలువ సుజాత, అందుకు ప్రతీకారంగా మీ కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టుకో లేదంటే నీ చెప్పుతో నువ్వే కొట్టుకొని ప్రాయశ్చిత్యం చేసుకో మురికి కాలువ సుజాత, పేరుకు పెద్ద ఉరికి దిబ్బ మాదిరి ఆర్య వైశ్య కార్పొరేషన్ పదవి నువ్వు తీసుకొని ఓరుగ బెట్టినది ఏమీలేదని, పదవీ కాలం తొందరలో ముగుస్తుంది కావున మళ్ళీ ఇంకొక్క సారి పదవి కాలం పొడిగించు కోవాలని డ్రామాలు చేస్తున్నవా మురికి కాలువ సుజాతమ్మా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిందూ, దేవిప్రియ, అనుషా, అంజలి, రేఖ, పద్మారెడ్డి, సత్యవేణి సత్యదేవి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.